# నవనాయకుల ఫలితాలు

## భవిష్య భారతం - 2024 - 25

**రాజు - కుజుడు :** కుజుడుకి రాజ్యాధిపత్యం రావడం మంచిది కాదు. దేశాల మధ్య ఆధిపత్య పోరు అధికమవుతుంది. దీనికి కారణం కుజుడు అగ్ని తత్వ రాశి కారకుడు. భూమి కారకుడు. నాయకత్వ లక్షణాలను కలిగి తనదైన రీతిలో నిష్పక్షపాతంగా రాజుకు అనుకూలంగా పనిచేయడం. యుద్ధ కారకో కుజ అన్నారు. ప్రపంచ దేశాల మధ్య భేదాభిప్రాయాలు ఎక్కువ అవుతాయి. రాజు కుజుడు అగుట చేత అగ్ని ప్రచండంగా గ్రామ, పట్టణ వనాలను దహించును. వర్షాలు తగ్గును. ప్రపంచ దేశాల మధ్య యుద్ధ వాతావరణం ఏర్పడును. తక్కువ వర్షపాతం నమోదు అవును. వ్యవసాయం లాభసాటిగా ఉండవు. సకాలంలో పంటలు చేతికి అందవు. రైతులకు సామాన్య ఫలితాలు అందుతాయి. మిరియాలు, కందులు, మిరప అధిక ధరలను కలిగి ఉంటాయి. శ్రమకు తగిన ఫలితం లభించడం కష్టమగును. ఎర్ర రేగడి భూములు వ్యవసాయానికి అనుకూలం. నిత్యవసరాల వస్తువుల ధరలు అధికమవుతాయి. కొన్ని నెలలలో తగ్గుతాయి. ధరల సమతుల్యత ఉండదు. నేర చరిత్రలో యువత పాత్ర అధికమవుతుంది. చోర భయం పెరుగుతుంది. దీని వలన సమాజంలో నేర ప్రవర్తన, అత్యాచారాలు ఎక్కువ అవుతాయి. అంతుర్యుద్ధాలు, అగ్ని సంబంధిత విస్ఫోటనాలు, భూకంపాలు అధికంగా జరిగి సంపద నష్టం, ప్రతి చోట వివాదాలు, హత్యలు, క్రైమ్ రేటు పెరుగుట సంభవం. వాహన ప్రమాదాలు అధికమవుతాయి. నీటి తగాదాలు హద్దులు దాటతాయి. ప్రజలలో దైవచింతన కొంత వరకు పెరుగుతుంది. నాయకులు పట్టుదలతో వ్యవహరిస్తారు. ప్రజలకు, పాలకులకు భేదాభిప్రాయాలు ఏర్పడును.

**మంత్రి - శని :** మంద గమనం కలిగిన శనీశ్వరునికి ఈ సంవత్సరం మంత్రిత్వం వచ్చింది. రాజుతో శత్రుత్వం కలిగిన శనికి మంత్రిత్వం రావడం వలన ప్రభుత్వ వ్యతిరేక భాష్యం చెప్పి, స్వలాభం చూసుకునే అధికారులు ఎక్కువ అవుతారు. ఫైనల్లో దేశానికి సేవ చేయడానికి ఎక్కువ మంది తమ వంతు సహాయాన్ని అందిస్తారు. ప్రజా శ్రేయస్సు కొరకు చాలామంది రాజకీయ వ్యక్తులు పని చేస్తారు. స్వతంత్ర నిర్ణయాలు తీసుకుని అధికారులకు ప్రజల నుండి ఆదరణ లభిస్తుంది. వృద్ధులకు, స్త్రీలకు, చిన్న పిల్లలకు, పశుపక్షాదులకు తగిన రక్షణ కల్పించబడుతుంది. స్త్రీలకు న్యాయపరమైన చట్టాలు పరిరక్షణ జరుగును. దీర్ఘకాలంలో ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాలు చేసే కార్యకలాపాలకు బహుళ ప్రజాదరణ లభిస్తుంది. వ్యవసాయదారులకు ఒడిదుడుకులు ఏర్పడతాయి. నిరుద్యోగులకు అవకాశాలు ఏర్పడతాయి. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నవారికి అనుకూలం. మంత్రి శని అయినందు వలన ప్రజలు పాప నిరతులగుదురు. వర్షపాతం తక్కువగా ఉండును. మధ్యమ వృత్తి, మధ్యమ పంట, వంట నూనెలు, పెట్రోలు, డిజిల్, స్టీల్, బొగ్గు అధిక ధరలను కలిగి ఉండును. ఇంధనాల ధరలు ఆకాశాన్ని చేరును. సామాన్యుడికి అందుబాటులో ఉండవు. ప్రభుత్వ సంస్థల్లో, సైన్యంలో కొంత జాప్యం. మందకొడిగా అభివృద్ధి చర్యలు తీసుకున్నప్పటికీ చివరి నిమిషంలో లాభపడుదురు. దానివలన ప్రత్యర్థులు నుండి కొంత ఒడిదుడుకులు ఎదుర్కోవాలి.

**సేనాధిపతి - శని :** సేనాధిపత్యం శనికి రావడం వలన ప్రజల్లో ధర్మా, న్యాయబద్ధమైన చర్యలకు దూరంగా ఉంటారు. విలాసవంతమైన జీవితాల్లో గడుపుతారు. ప్రజలు ఆదర్శవంతులు అగుదురు. స్త్రీ, పురుషులలో జీవన విధానం అస్తవ్యస్తంగా ఉండును. పాప భీతి ప్రజలలో ఉ ండదు. న్యాయకులు ధర్మబద్ధంగా పరిపాలన నిర్వర్తించలేరు. నల్ల ధ్యాన్యాలకు గిరాకీ పెరుగును. సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం ఏర్పడును. ముఖ్య పట్టణాలలో హింసాత్మకత చోటు చేసుకుంటుంది. నేర ప్రవృత్తి పెరుగును. యువతను పెడత్రోవ పట్టించేవారు ఎక్కువ మంది అవుతారు. విపత్కాలంలో సైన్యం తన అధిక పాత్రను పోషిస్తుంది. ప్రపంచ దేశాలకు దీటుగా మన రక్షణ వ్యవస్థల్లో కూడా అభివృద్ధి పరమైన మార్పులు వస్తాయి. విదేశాలకు వెళ్ళే యువతీ యువకులు సంఖ్య అధికం అవుతుంది. ప్రజలకు అనేక ఈతి బాధలు కలుగును. మిలటరీ, పోలీస్ ఉద్యోగాల ప్రాధాన్యత పెరుగుతుంది. రక్షణ సంస్థలలో నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీలు ఏర్పడతాయి. చాలా మంది నిరుద్యోగులకు ఇందులో ఉద్యోగాలు లభిస్తాయి. నిషేధిత సంస్థలకు కూడా తమ బలాన్ని పెంచుకోగలుగుతాయి. విదేశాలకు వెళ్ళే యువత అధికమవుతారు. విదేశీ మోజులో ఇబ్బంది పడే అవకాశాలు కూడా ఉన్నాయి.

Mulugu.com శ్రీ కొడుకుల సోమేశ్వర శర్మ సిద్ధాంతి గారి అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 90141 26121 / 84669 32225
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

**సస్యాధిపతి - కుజుడు :** సస్యాధిపతి కుజుడు అయినందు వలన అన్ని దేశాలందు సువృష్టి , పంటలకు అనుకూలమైన వర్షాలు కురియును. ఎర్రని భూములందు పంటలు బాగా పండును. ఎరుపు రంగు భూముల ధరలు విపరీతంగా పెరుగును. పొగాకు పరిశ్రమలకు మద్దతు ధర లభించదు. కొన్ని ముఖ్య పంటలకు కూడా మద్దతు ధర లభించదు. తెల్ల ఉల్లి కన్నా ఎర్రఉల్లికి గిరాకీ ఎక్కువగా ఉంటుంది. టమాట, ఎర్ర కందులు, మిరియాలు, మిర్చి, శనగలు పంట దిగుబడి ఎక్కువగా ఉంటుంది. ఈ పంటలో అధిక గిరాకీని కలిగి ఉంటాయి. మొత్తం ఇచ్చే పంటలే గుమ్మతోని కలిగి ఉంటాయి. ప్రజలు, నాయకులు ఉత్సాహంతో పని చేస్తారు. పంట చేతికి వస్తుంది అనే సమయంలో ప్రకృతి వైపరిత్యాలు వలన పంట నష్టమగును. కలప, వేరుశనగ, అపరాలు, కొబ్బరి ధరలు తగ్గి మరలా పెరుగును. ఎరుపు రంగు నేలల్లో పంటలు బాగా పండును.

**ధాన్యాధిపతి - చంద్రుడు :** ధాన్యాధిపతి చంద్రుడికి రావడం మంచిది. గోవుల ధరలు పెరుగును. పాలు, పెరుగు రేట్లు పెరుగును. బియ్యం, వెల్లులి, ధనియాలు దిగుబడి బాగుంటుంది. ఎగుమతులు పెరుగును. కలుషిత ఆహారాలు వలన యువతీ యువకులలో సమస్యలు అధికమవుతాయి. ధాన్యం యొక్క పంట దిగుబడి పెరుగును. ధాన్యంకి మంచి ధర లభించవచ్చును. పశువులకు మంచి ధర పలుకును. గోధుమలు, వరి, తృణ ధన్యాలు బాగా పండి రైతుల ఆశలు ఫలించును.

**మేఘాధిపతి - శని :** మేఘాధిపతి శని అయినందువలన మేఘాలు అధికంగా ఉంటాయి. అయితే నల్లటి మేఘాలు వలన వర్షాలు కురుస్తాయి. ఈశాన్య, నైరుతి ఋతుపవనాలు సకాలంలో దేశంలో ప్రవేశించినప్పటికీ సరైన సమయంలో వర్షాలు కురవటం ఆలస్యమగును. పశ్చిమ రాష్ట్రాలందు వర్షాలు అధికంగా కురిసి కొంత వరకు ప్రజలకు సమస్యలు ఏర్పడును. వర్షపాతం వలన పట్టణాలలో తీవ్ర అసౌకర్య పరిస్థితిలు ఏర్పడును. ఈదురు గాలులు, వడగాలులు సంభవిస్తాయి. భూగర్భ జల సంపద అందుబాటులోకి వస్తుంది. చలికాలంలో వచ్చే అకాల వర్షాల వలన ఇబ్బందులు ఏర్పడును. మేఘాలను గాలులు అడ్డుకొనుటచే రైతులకు ఇబ్బంది కలుగును. అకాల వర్షాలు వలన పంటకు కొంత మేర నష్టం వాటిల్లుతుంది. మొత్తం మీద వర్షపాతం తక్కువగా ఉంటుంది ఈ సంవత్సరం.

**రసాధిపతి - గురువు :** రసాధిపతి గురువు అయినందు వలన చందనం, కర్పూరం, బెల్లం, ఖర్జూరం, యాలకులు సులభంగా దొరుకును. కుంకుమ పువ్వు ధరలు అధికంగా ఉండును. పంట దిగుబడి తక్కువగా ఉండును. కొబ్బరి ధర ముందు తక్కువగా ఉండి తరువార బాగా పెరుగుతుంది. ప్రజలలో దేవతారాధన పెరుగును. ఆధ్యాత్మిక చింతన పెరుగును. పంచదార, బెల్లం, చెరకు, ఎండు కొబ్బరి, చింతపండు, మొదలగు రసజాతుల ధరలు పెరుగును. మిరియాలు, సోంపు, సొంటి, పసుపు, కుంకుడు కాయల రైతులకు మంచి గిరాకీ వచ్చును. కొత్త దేవాలయ నిర్మాణాలు జరుగును. పూజా సంబంధ వస్తువుల ధరలు పెరుగును. హైందవ సాంప్రదాయ అభివృద్ధికి యజ్ఞ యాగాదులు చేసే మఠాధిపతులు, సాధువులు వారి సేవలను అందిస్తారు. వర్షాలు మంచి సంమృద్ధిగా ఉండును. సంమృద్ధిగా పంటలు పండును.

**నీరసాధిపతి - కుజుడు :** నీరసాధిపతి కుజుడు అయినందు వలన ఆధ్యాత్మిక రంగంలో ఉన్న వారు ధనం బాగా సంపాదిస్తారు. కొన్ని భగ్నమైన వాటి తాలూకు విధ్వంసాలు దేశంలో సంభవిస్తాయి. రాజకీయాలు పూర్తిగా దిగజారుతాయి. పిల్లలు పెద్దల మాటలు వినరు. వారిని క్రమశిక్షణలో పెట్టడానికి పెద్దలు శ్రమించవలసి ఉంటుంది. చందనం, కస్తూరి, పగడాలకి గిరాకీ ఉండును. దానిమ్మ లాంటి ఫలములు బాగా లభించును. స్వర్ణం, వెండి, ఎర్రచందనంలకు భారీ హెచ్చు ధరలు ఉండును. పిల్లలు దుర్వ్యసనాలకు అలవాటుపడే (బానిస అయ్యే) అవకాశాలు పెరుగుతాయి. మత్తు పదార్థాలు, మత్తు పానీయాల ధరలు అధికంగా పెరగుతాయి.

**ఆర్ఘాధిపతి - శని :** అర్ఘాధిపతి మేఘములో అధికంగా ఉన్న వర్షాలు సరిపడినంత కురవవు. ధరలు నిలకడగా ఉండవు. వ్యాపారులకు వ్యాపారం ఎత్తు పల్లాల వలే ఉండవచ్చును. నూతన చట్టాలు వచ్చును. ఇది కొంత వరకు సామాన్యులకు ఇబ్బందికరంగా ఉండును. నల్లని వస్త్రాలు, పెట్రోల్, డీజిల్, క్రూడ్ ఆయిల్, వంట నూనెల ధరలు అధికంగాఉండును. నల్ల నువ్వులు కూడా అధికంగా ఉండును. నల్లరేగడి నేలలకు వ్యవసాయం లాభసాటిగా ఉండును. నల్లనేలలకు మంచి గిరాకీ ఉండును. సముద్ర గర్భంలో అగ్ని పర్వతాలు విస్ఫోటనం జరుగును. మహారాష్ట్ర, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ ప్రాంతాలకు ప్రతికూల కాలం. ప్రకృతి వైపరీత్యాలు జరిగే అవకాశం ఉంది. దాని వలన కొంత సంపద నష్టం జరిగే అవకాశం ఉన్నది. రోగ, చోర భయాలు కలుగును. అకాల వానలు, అకాల గాల్పులు తీవ్రమైన నష్టాలకు కారణమవుతాయి. ప్రజలలో అప్రశాంతతమైన వాతావరణం ఏర్పడును.

Mulugu.com శ్రీ కొడుకుల సోమేశ్వర శర్మ సిద్ధాంతి గారి అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 90141 26121 / 84669 32225
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro